ప్రజలారా......

# భిన్నత్వాన్ని కాపాడుదాం - అసహనానికి వ్యతిరేకంగా పోరాడుదాం




అన్ని ప్రభుత్వ రూపాల్లోకెల్లా, ప్రజాస్వామ్యం ఉత్తమమైనదని చరిత్ర ఋజువుచేసింది. ప్రజా స్వామ్యంలో మాత్రమే భిన్న ఆలోచనలకు, విశ్వాసాలకు, సంస్కృతులకు, భాషలకు, మతాలకు, జాతులకు గౌరవం వుంటుంది. ఈ విలువ కారణంగానే భారత రాజ్యాంగం మనకు ప్రజాస్వామ్య పాలనా విధానాన్ని స్వీకరించింది. ప్రజాస్వామ్య విజయం ప్రజల నిరంతర అప్రమత్తతపైనే ఆధారపడివుంటుంది.

2014 ఎన్.డి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజాస్వామ్య విలువలు మరింత ధ్వంసం చేయబడుతున్నవి. భిన్న సంస్కృతల స్థానంలో మోనోకల్చర్, అల్ట్రా జాతీయవాదం, ఒకే దేశం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే జాతి, ఒకే మతం, ఒకే ఎన్నిక, ఒకే పన్ను (జి.ఎస్.టి.) ఇలా అన్నీ ఏకశిలా సదృశ్యంగా పాలనా విధానం అమలు చేస్తున్నది. మనలాంటి బహుళ సంస్కృతులు కలిగిన దేశానికి ఈ ధోరణి చాలా ప్రమాదకరం.

నరేంద్ర మోడి ప్రభుత్వం 2019 ఎన్నికల్లో పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావడం, భారత ప్రజలకు ముఖ్యంగా ముస్లీములకు, దళితులకు, ఆదివాసీలకు, క్రైస్తవులకు, హేతువాదులకు అభద్రతాభావాన్ని కల్గిస్తూ ప్రగతిశీల వాదుల్లో భయాన్ని పెంచుతున్నది.

సంఘ్ పరివార్ సంస్థలు చేస్తున్న దాడులు అన్నీకూడా ఈ వర్గాలమీదే జరుగుతున్నాయి. మాంసం కలిగివున్నారని, గోవులను దొంగలిస్తున్నారని ముస్లీములను చంపుతున్నారు. పెళ్లిరోజు గుఱ్ఱంమీద వూరేగుతున్నారని, కొత్తకారు కొనుకున్నారని, అంబేద్కర్ పాటను రింగ్‌టోన్‌గా పెట్టుకున్నారని, బహిరంగ మలవిసర్జన చేశారని, రకరకాల కారణాలతో దళితులను చంపుతున్నారు. మత మార్పిడులకు పాల్పుడుతున్నారని క్రైస్తవులను చంపుతున్నారు. మావోయిస్టులకు సహకరిస్తున్నారని, ఖనిజాలు తవ్వుకోవడానికి, కార్పొరేట్ సంస్థలను రాన్వివ్వలేదని, ఆదివాసీలను చంపుతున్నారు. మొత్తంగా దేశంలో పెద్ద ఎత్తున హింస కొనసాగుతున్నది. ఈ హింస కొనసాగడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిదికాదు.

ప్రస్తుతం దేశం అనేక సమస్యలతో కునారిల్లుతున్నది. పారిశ్రామిక రంగం కుదేలైంది. అన్ని రకాల అమ్మకాలు భారీగా పడిపోయినవి. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగం - కార్లు, టూవీలర్లు అమ్మకాలు 40% వరకు పడిపోయినాయి. ఫాస్ట్ మూవింగ్ కన్సూమబుల్ గూడ్స్ (ఎఫ్.ఎం.సి.జి.) యొక్క అమ్మకాలు 15% వరకు పడిపోయినవి. రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. వ్యవసాయం గిట్టుబాటుకాక రైతులు కూలీలుగామారి వలసబాట పడుతున్నారు.

కేంద్రప్రభుత్వం తెచ్చిన నోట్లరద్దు, జి.ఎస్.టి. చట్టం - దేశ పరిశ్రమల మీద, వ్యాపారం మీద తీవ్రప్రభావం చూపాయి. వీటి ఫలితంగా చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. నిరుద్యోగం పెరిగింది. మొత్తంగా దేశంలో డిమాండ్ తగ్గి, ఆర్థికవృద్ధి 5% పడిపోయింది. ప్రపంచంలోని అన్ని రేటింగ్ సంస్థలు మన వృద్ధిరేటు (జి.డి.పి.)ని 6% తగ్గించాయి.

దేశంలో ఆర్థిక మాంద్యం లేదని కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటిస్తారు. కాని దానినుండి బయట పడటానికి, అనేక రూపాల్లో ఉద్దీపనలు ప్రకటిస్తున్నారు. రాయితీలు ప్రకటిస్తున్నారు. కార్పొరేట్ రంగానికి వేలకోట్ల రాయితీ ప్రకటిస్తున్నారు. విదేశీ పెట్టుబడులు పెరగటంలేదు. అయినా పరిస్థితులు ఏమీ మారలేదు. కాని దేశంలో ఫాసిస్టు విధానాలు కొనసాగుతున్నాయి అని చెప్పడానికి చాలా సంఘటనలు వున్నాయి. కాశ్మీరుకు సంబంధించి ఆగస్టు 5న తీసుకున్న 370, 35ఎ అధికరణల రద్దు అత్యంత అప్రజాస్వామికంగా జరిగింది. మనం చూశాము. చట్టబద్ధంగా నిర్దేశించిన ఏ నిబంధనలు పాటించలేదు. పార్లమెంటులో చర్చకు అవకాశం ఇవ్వలేదు. జమ్ము-కాశ్మీర్ శాసన సభను విశ్వాసంలోకి తీసుకోలేదు.

> " కులం పునాదులపై, మతం పునాదులపై ఒక నీతినికాని, ఒక జాతినికాని నిర్మించలేరు."
>
> - డా॥ బి.ఆర్.అంబేద్కర్.

ఆ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు చెప్పలేదు. రాత్రికి రాత్రి ఆర్టికల్ 370 రద్దును ప్రకటించారు. రాష్ట్ర హోదాను రద్దుచేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడగొట్టారు. జమ్మూకాశ్మీరు ప్రజలను – వారి అభిప్రాయాలను కోరలేదు. ఇది ఎంత అప్రజాస్వామికం. కాని ఇంత అప్రజాస్వామిక చర్యను దేశంలోని వామపక్ష పార్టీలు తప్ప ఏ ప్రధాన రాజకీయ పార్టీగానీ వ్యతిరేకించలేదు.

సుమారు దశాబ్దంపాటు బలమైన ఉద్యమంచేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న టి.ఆర్.ఎస్. పార్టీ కూడా ఒక రాష్ట్ర హోదాను రద్దుచేస్తుంటే, ఆ పార్టీకూడా రాష్ట్ర హోదారద్దుకు మద్దతు ఇచ్చింది. ఢిల్లీకి, రాష్ట్ర హోదాకావాలని పోరాడుతున్న ఆప్ అద్మీ పార్టీకి చెందిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్, కాశ్మీరు రాష్ట్రాన్ని విభజించడానికి, కేంద్రానికి మద్దతు ఇచ్చింది. వీరి ద్వందనీతిని గమనిద్దాం. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు కేంద్రానికి మద్దతు ఇచ్చాయి. ఇది ఫెడరల్ రాజ్యాంగ స్ఫూర్తికి చాలా ప్రమాదకరం. ఇప్పటికే రాష్ట్రాలకు సమాచార కమీషనర్లను నియమించే అధికారం కేంద్రం కబ్జాచేసింది. జి.ఎస్.టి. చట్టంద్వారా రాష్ట్రాలు పన్నులు విధించే అధికారాన్ని కేంద్రం తీసేసుకుంది. రవాణా చట్టంలో సవరణలు తెచ్చి రాష్ట్రాల అధికారాలను కత్తిరించింది. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కబలించింది. జాతీయ మెడికల్ కమీషన్ ద్వారా రాష్ట్రాల అధికారాలను కేంద్రం లాగేసుకుంది. పై చర్యలన్నీ కూడా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని తగ్గించి, కేంద్రం మీద ఆధారపడే విధంగా చేశాయి. ఇవి ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకం.

హక్కుల ఉద్యమానికి, తనదంటూ ఒక కార్యరంగం, ఒక దృక్పథం ఉండాలని, అన్నీ విముక్తి పోరాటాల లోనూ, సిద్ధాంతాల లోనూ ఒకేరకమైన సంబంధం కలిగి వుంటూ, సమాజంలో వ్యవస్థీకృతంగా వున్న అసమానతలు, అణిచివేతలు హక్కుల లేమికి కారణమని గుర్తిస్తూ, అన్నిరకాల అసమానతలు, అణచివేతలను వ్యతిరేకిస్తూ గత రెండు దశాబ్దాలుగా దళితులు, మహిళలు, మైనారిటి వ్యవస్థలపై వివక్ష, అణచివేత, దాడులు మొదలుకొని, కరవు, ప్రాంతీయ అసమానతలు, సహజ వనరుల దోపిడీ, పారిశ్రామిక కాలుష్యం, రైతుల ఆత్మహత్యలు, విధ్వంసకర నిర్ణయాలపై, అభివృద్ధిలాంటి వివిధ అంశాలపై పనిచేస్తూనే, అనంతపురం పట్టణంలో మానవ హక్కుల వేదిక 8వ జిల్లా మహాసభలు నిర్వహించుతున్నాము.

## జిల్లా మహాసభల కార్యక్రమం

తేది : **03.11.2019, ఆదివారం**

సమయం : **ఉదయం 10 గంటలకు**

స్థలం : **స్థానిక ప్రెస్ క్లబ్, అనంతపురం.**

సభాధ్యక్షులు : **S. అబ్దుల్ రసూల్,** HRF, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

వక్తలు :

**K. సుధ ,** HRF - రాష్ట్ర ప్రధానకార్యదర్శి.
అంశం : **ప్రజాస్వామ్యం – న్యాయస్థానాలు**

**V.S. క్రిష్ణ,** HRF - ఉభయరాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు
అంశం : **రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తి – విఘాతం**

**A. చంద్రశేఖర్,** HRF - ఉభయరాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు
అంశం : **ఆర్థిక మాంద్యం – పరిష్కారాలు**

**B.N. సుబ్బన్న,** HRF, జిల్లా ప్రధానకార్యదర్శి.
అంశం : **హక్కులు – అవగాహన**

... అందరూ ఆహ్వానితులే ....

మా హక్కుల కార్యాచరణలో భాగమై,
మాలో భాగమై కలసిపని చేయాలని ఆహ్వానిస్తున్నాము.
ఒక శక్తివంతమైన హక్కుల సంఘం నిర్మాణంలో
భాగం కావాలని కోరుతున్నాం.

తేది :28-08-19

అనంతపురము.

**మానవ హక్కుల వేదిక**
**( HRF )**
**అనంతపురము జిల్లా.**